విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 21 సెప్టెంబరు 2025 8 పేజీలు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో
ప్రజల భాగస్వామ్యం అవశ్యం

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రత, పచ్చదనంతో విరాజిల్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత పది నెలల నుండి ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుచున్నదని, ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం కొండపి నియోజకవర్గం, టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బాపూజీ కాలనీలో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి , కలెక్టర్ రాజాబాబు పాల్గొని రహదారి వెంబడి, గృహాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు పండ్ల మొక్కలను ఇవ్వడంతో పాటు రహదారుల వెంబడి, ప్రభుత్వ భూముల్లో, ప్రభుత్వ కార్యాలయా ల్లో, విద్యాలయాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుచున్నదన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం,

మిగతా 2 లో ...

పొగ చూరుతున్న ఆశలు

- నేటికీ సగం మంది రైతుల ఇళ్ల వద్దే పొగాకు నిల్వలు
- కొనుగోలుకు ముందుకురాని ప్రభుత్వం
- స్పందించని ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నేటికీ నల్లబర్లీ పొగాకు ఇళ్ల వద్ద ఉన్న రైతులు పరిస్థితి దయనీయంగా మారుతోంది. సగం మంది రైతులు పంటను అమ్ముకొని సొమ్ము కళ్ల చూడగా, మరికొంత మంది రైతుల పొగాకు అమ్ముడు పోతోందో..? లేదో..? అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది రైతులు ఇంచుమించు రెండువేల మెట్రిక్ టన్నుల పొగాకును పండించారు. వివిధ పొగాకు కంపెనీలు పొగాకు కొనుగోలు చేస్తామని ముందుగా హామీ ఇచ్చి ఆ తర్వాత కాడి కిందేశాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం పొగాకు కొనుగోలుకు మందుకు వచ్చింది. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనగోలు చేస్తామని ప్రకటించింది. దానికి గాను రాష్ట్రం రూ.300 కోట్ల నిధులను కేటాయించింది. దీంతో రైతులకు కొంత ఉపశమనం కలిగింది. దీంతో ప్రభుత్వం పొగాకు ఎంత నిల్వ ఉందన్నది సర్వే చేయించింది. రైతుల వివరాలను నమోదు చేసింది. వారి వద్ద నిల్వలను ఒక క్రమ పద్ధతిలో కొనుగోలు చేస్తామని ప్రకటించింది. కంప్యూటర్ జనరేటెడ్ సీరియల్ ద్వారా నంబరు వస్తే వారు కొనుగోలు కేంద్రానికి వచ్చి సరుకు అమ్ముకోవచ్చని తెలిపారు. దీని కోసం ప్రకాశం జిల్లాకు

మిగతా 2 లో ...

ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనిచో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాలి 4లో.

భక్తుల కోసం గుండ్లకమ్మ నదిలో పోలీసులు 3లో.

ప్రణాళికతో అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 8లో.

చరిత్రలో నిలిచేలా
బీచ్ ఫెస్టివల్

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా బీచ్ ఫెస్టివల్ అత్యంత వైభవంగా జరపాలని కలెక్టర్ చెప్పారు. ఈ నెల 26 వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించే బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ప్రారంభిస్తారన్నారు. 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారన్నారు. బీచ్ ఫెస్టివల్ వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎండిఓలతో శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సూర్యలంక తీరం వెంట ఒక కిలోమీటర్ పొడవునా సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో వేడుకలు జరపడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. తొలి రోజు 2 లక్షల మంది పర్యాటకులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ స్థాయిలో ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా జయప్రదంగా వేడుకలు నిర్వహించాలన్నారు.

మిగతా 2 లో ...

మెడికల్ కాలేజీ నిర్మించకుండా
మూడేళ్లు ఏం చేశారో..

- పూర్తి చేసేదే కూటమి ప్రభుత్వమే
- వైసీపీ నాయకులు అడ్డగోలుగా దోచుకున్నారు
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్లలో మెడికల్ కాలేజీ పూర్తి చేయకుండా మూడేళ్లు ఏం చేశారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రశ్నించారు. బాపట్ల జమ్ములపాలెం రోడ్‌లో గత ప్రభుత్వం పునాదుల వరకు నిర్మించిన మెడికల్ కళాశాల ప్రాంతాన్ని పార్టీ నాయకులతో వేగేశన పరిశీలించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ 2024 అగష్టు మాసంలో మెడికల్ కళాశాల భవనం పూర్తి చేసి అడ్మిషన్‌లు జరుగుతాయని ఆర్భాటంగా చెప్పిన మీ మాటలు గుర్తులేవా అని ప్రశ్నించారు. బాపట్ల మెడికల్ కాలేజీ పేరుతో దోపిడికీ పాల్పడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎటువంటి అవినీతి లేకుండా పారదర్శకంగా మెడికల్ కాలేజీని పూర్తి చేసేది కూటమి ప్రభుత్వమే అని చెప్పారు. ప్రభుత్వ నిధులతో ప్రజల సోమ్ములతో నిర్మిస్తున్న భవనాలుకు వైసీపీ పార్టీ సొంతంలా... జెండాలు పట్టుకుని వచ్చి జెండాలు కట్టి మాట్లాడటం ఏమిటనీ ప్రశ్నించారు. రెండవ విడతో మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని వేగేశన హామీ ఇచ్చారు. మెడికల్ కాలేజీ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన వైసీపీపై ఘాటుగా విమర్శలు చేసే క్రమంలో నాయిబ్రహ్మణకులంకు సంబంధించిన పాతకాలం సామెతను చెప్పుకోచ్చారు.సోషల్ మీడియాలో ఈ సామెతపై తీవ్ర దూమారం రేగింది. నాయిబ్రహ్మణ సంఘాలు ఎమ్మెల్యే వేగేశనకు ఫోన్ చేసి మాటలను వెనక్కి తీసుకోవాలని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే వేగేశన మాట్లాడిన సామెతపై వివరణ

మిగతా 2 లో ...

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ప్రజల భాగస్వామ్యం అవశ్యం

మొదటి పేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించుకోవడంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ప్రజలను భాగస్వాములను చేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఇంటిలో వేరు చేసిన తడి చెత్త, పొడి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రజలందరు ప్లాస్టిక్ బ్యాగులను నిషేధిస్తూ, క్లాత్ బ్యాగులను వాడాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ప్రతి పల్లె స్వచ్ఛ పల్లెగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని, ఆ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంతో పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి రెండు మొక్కలు చొప్పున ఇవ్వడం జరుగుచున్నదన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబర్ మాసం నుండి ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్ తో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. ప్రతి కుటుంబం తన ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో భాగస్వాములై నా ఇల్లు, నా వార్డు, నా గ్రామం, నా మండలం, నా జిల్లా, నా రాష్ట్రం, నా దేశం పరిశుభ్రంగా, పచ్చదనం గా ఉండాలి అనే లక్ష్యంతో కృషి చేసి భావితరాలకు మంచి సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. బాపూజీ కాలనీ ప్రజలు కొన్ని సమస్యలను తెల్పడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అయితే కాలనీ వాసులు కచ్చితం తమ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందేలా ప్రతి కుటుంబం బాధ్యతతో పనిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులతో కలసి మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, సర్పంచ్ మమత, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పొగ చూరుతున్న ఆశలు

మద్దిపాడు మండలం గుండ్లపల్లిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా ఇప్పటికే వెయ్యి మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేశారు. వారిలో కొందరికి నగదు కూడా జమ అయ్యింది. ఇంత వరకు భాగానే ఉన్నా... మిగిలిన పొగాకు రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఏపీ మార్క్ ఫెడ్ మరో 500 మెట్రిక్ టన్నులు పొగాకు కొనుగోలుకు అనుమతి కోరింది. గత నెల 13న తారీఖున అనుమతి కోరినా, నేటికీ ప్రభుత్వం మంజూరు చేయలేదు. దీంతో మిగిలిన రైతులు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఉంది.

చిన్నరైతులే సమిధలు :-

నల్లబర్లీ సాగుచేసిన వారిలో చిన్నరైతులే సమిదలుగ మారుతున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు చేసినవారిలో రాజకీయ పరిపతి ఉన్నవారే ఎక్కవగా ఉన్నారు. మరికొంత మంది పెద్దరైతులు నేరుగా కంపెనీలతో మాట్లాడుకొని పొగాకును అమ్ముకుంటున్నారు. చిన్న సన్నకారు రైతులు మాత్రం తమ నంబరు ఎప్పుడు వస్తుందా..? అంటూ ఎదురు చూస్తున్నారు. వీరి గోడు ఆలకించే వారే లేకపోవడం గమనార్హం.

స్పందించని ప్రజాప్రతినిధులు :-

పొగాకు రైతుల సమస్యపై స్పందించడంలో జిల్లా ప్రజాప్రతినిధులు వెనుకబడి ఉన్నారు. పొగాకు సమస్యపై మొదటగా, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి కొనుగోలుకు వారిని ఒప్పించారు. ఇక మంత్రి రవికుమార్ కూడా వారి నియోజకవర్గంలోని రైతులు పొగాకు కొనుగోలు అయ్యే విధంగా పర్యవేక్షించారు. కానీ ప్రకాశం జిల్లాలో ఆ పరిస్థితి కానరావడం లేదు. దీనిపై ఒక్క ఎమ్మెల్యేకానీ, మంత్రి కానీ స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా నేతలు స్పందించి ప్రభుత్వం నుంచి పొగాకు కొనుగోలుకు అనుమతి మంజూరు చేయించాల్సి ఉంది.

సర్టిఫికెట్లు కోసం కలెక్టరేట్ ఎదుట విద్యార్థిని నిరసన

ఒంగోలు ఎస్సార్ జూనియర్ కళాశాల నిర్వాకం

విశాలాంధ్ర -ఒంగోలు : ఇంటర్ మొదటి సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు కళాశాలలో కొనకుండా సీనియర్ విద్యార్థి నుండి తీసుకొని చదువుకున్నా, ఆ పుస్తకాల తాలూకు ఫీజు చెల్లించాలంటూ, లేకుంటే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదంటూ జూనియర్ కళాశాల యాజమాన్యం పేర్కొనటంతో గతి లేని స్థితిలో విద్యార్థిని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి పోతే వల్లెపు రాజేశ్వరి ఇంటర్ విద్యను ఒంగోలులోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో 2023 -25 విద్యా సంవత్సరంలో అభ్యసించారు. డిగ్రీలో చేరేందుకు సర్టిఫికెట్లు అడగ్గా మొదటి సంవత్సరం పాఠ్య పుస్తకాలు కొననప్పటికీ వాటి తాలూకు బిల్లు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ విషయాన్ని ఆర్ ఐ ఓ దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యంగా మారింది. దీంతో దిక్కుతోచని స్థితిలో విద్యార్థిని తన తల్లితో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థిని రాజేశ్వరి మాట్లాడుతూ ఎస్ ఆర్ కాలేజీలో మొదటి సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలను కాలేజీలో కాకుండా సీనియర్ దగ్గరనుండి తీసుకుని ఉపయోగించుకున్నాను. పుస్తకాలు కాలేజీ వద్ద మాత్రమే కొనాలని, కొనకపోయినా పుస్తకాల ఫీజు ను మాత్రం చెల్లించాలని యాజమాన్యం డిమాండ్ చేశారు. రెండవ సంవత్సరం తప్పనిసరిగా కోవాలని లెటర్ రాపించుకున్నారు.రెండవ సంవత్సరం అనంతరం డిగ్రీ చదవడానికి సర్టిఫికెట్లు అడిగితే మొదటి సంవత్సరం పుస్తకాలు తీసుకోకపోయినా మాకు సంబంధం లేదు ఫీజు మాత్రం కట్టాల్సిందే డిమాండ్ చేశారు.డబ్బులు కట్టలేనప్పుడు కాలేజీలో ఎందుకుచేరారు. మీరు ఎవరికైనా చెప్పుకోండి, ఎవరికైనా చెబితే సర్టిఫికెట్ మీద బ్యాడ్ అని రాస్తాను అని బెదిరించారని తెలిపా రు. జిల్లా ఆర్ ఐ ఓ దృష్టికి తీసుకుపోయినా న్యాయం చేయలేదన్నారు.ఒకవైపు డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమవుతున్నాయి, సర్టిఫికెట్లు చేతిలో లేకపోవడంతో ఆందోళనగా ఉంది. నా సమస్యను ఈ నిరసన రూపంలో వ్యక్తపరిచి, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి, న్యాయం కోసం పోరాడతానని తెలిపారు. అనంతరం కలెక్టరుకు అర్జీ అందజేశారు.

చరిత్రలో నిలిచేలా బీచ్ ఫెస్టివల్

మొదటి పేజీ తరువాయి

80 ఫుడ్ కోర్టులు ఉండాలని, అందులో వెజ్, నాన్ వెజ్ స్నాక్స్ వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు జరిగే ప్రాంతంలో సుమారుగా 10 నుంచి 15 వేల కుర్చీల సిట్టింగ్ ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. వేడుకలకు వచ్చే పర్యాటకులను కనువిందు చేసేలా లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిల్వనుందని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బీచ్ వద్ద ప్రజలు స్వేచ్ఛగా ఆడుకోటానికి సౌకర్యం ఉండాలన్నారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ లో పారా గ్లైడింగ్, కయాకింగ్, స్పీడ్ బోట్, పారా సెయిలింగ్, ఫోర్ వీలర్ రైడ్స్, తదితరమైనవి ఎగ్జిబిషన్‌లో ఉండాలన్నారు. ప్రజల ఆడుకోటానికి ఏ ప్రాంతంలో, ఏ క్రీడలు ఉంటున్నాయో, ఏయే ఆటలు ఉంటాయో,... టైం టేబుల్ ప్రచార బోర్డులలో పొందుపరచాలన్నారు. ఫుడ్‌కోర్టుల వద్ద ప్రజలకు అందుబాటులో ఉండే ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజలకు ఎలాంటి అనారోగ్యం కలగకుండా ఫుడ్ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. బీచ్ ఫెస్టివల్ ముగిసేంతవరకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల భద్రత ఏర్పాట్ల బాధ్యత మెరైన్ పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారుల దేన్నారు. సూర్యలంక బీచ్ ఫెస్టివల్ కు నియమితులైన అధికారులు మీ విధి నిర్వహణలో స్పష్టత, చిత్తశుద్ధి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా, అధికారులు వేగంగా పనులు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ప్రధాన వేదిక బాధ్యత బాపట్ల ఆర్డీఓదేనన్నారు. హెలిప్యాడ్ ఇంచార్జిగా చీరాల ఆర్డీఓ వ్యవహరిస్తారని, పరిమిత పాస్‌లు, డ్యూటీ పాస్‌లు ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో ఉండే జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులకు డ్యూటీ పాస్, వాహన పాస్ లు ఇలా ఆరు రకాల పాస్ లు ఇవ్వాలని, ఆ ప్రాంతంలో మండల సర్వేయర్ ని ఒక్కొక్క ప్రాంతానికి నియమించాలన్నారు. ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి పేరలి కెనాల్ నుంచి నూతనంగా మరో మార్గాన్ని ఏర్పాటు చేసేలా ఆర్డీఓ, తహశీల్దార్, మండల సర్వేయర్, ఎస్ ఐ, సి ఐలు కలసి పరిశీలించాలన్నారు. ఫుడ్ కోర్టులకు డి ఎస్ ఓ ఇంచార్జిగా ఉంటారని, జిల్లా కలెక్టర్ ఆదేశాలను 24 గంటలలో పూర్తి చేయాలన్నారు. ఫుడ్ స్టాల్స్ వద్ద అగ్నిమాపక నియంత్రణ వాహనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్యంపై డి పి ఓ, యం పి డి ఓ లు పర్యవేక్షణ ఉండాలని, తాగునీటి కోసం పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ లు 250 మీటర్లకు సెక్టార్ ఇంచార్జిలను నియమించుకోవాలన్నారు. బ్యారికేడింగ్ ఆర్అండ్ బి అధికారులదేనని ఆదేశించారు. ఆటల పోటీలకు జడ్పీ సి ఈఓ బాధ్యత వహిస్తారన్నారు. వేడుకలపై ప్రతిరోజు క్షేత్ర పరిశీలన, కలెక్టరేట్లో సమీక్ష, వీక్షణ సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, ఉప కలెక్టర్ సాయి బాబా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, రాష్ట్ర పర్యాటక రంగం ప్రోగ్రాం ఆఫీసర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మించకుండా మూడేళ్లు ఏం చేశారో..

మొదటి పేజీ తరువాయి

ఇస్తూ వీడియో విడుదల చేశారు. నాకు కుల మతాల తారతమ్యం అసలు ఉండదని వేగేశన చెప్పారు. నా దగ్గర అన్నీ కులాల వాళ్లు కలిసి పని చేస్తారని నాతోనే ఉంటారని వాళ్లతో కలిసే నేను భోజనం చేస్తానని నాకు ఆ ఉద్దేశం ఎప్పటికి ఉండదని వివరణ ఇచ్చారు. తొందరపాటులో వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలపై చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టే క్రమంలో అనుకోకుండా అలా వాడానని తప్పుగా అర్థం చేసుకోవద్దన్నారు. అందరూ బాగుండాలని అందరితో నేనుండాలని నాతో అందరూ ఉండాలని మనమంతా బాపట్ల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే వేగేశన కోరారు.

ఉపముఖ్యమంత్రి పవన్‌తో ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : పంచాయతీరాజ్ అటవీ శాఖ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమావేశం అయ్యారు. శనివారం అసెంబ్లీలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయన పవన్ కళ్యాణ్‌తో గిద్దలూరు నియోజకవర్గ సమస్యలపై మాట్లాడారు. గ్రామాల్లో పేర్కొన్న అనేక సమస్యలు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుతం గ్రామాల్లో తాగునీరు విద్యుత్ దీపాల వెలుగులు విరజిల్లేలా ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలను ఆయన పవన్ కళ్యాణ్ తో మాట్లాడారు. నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం పరిధిలో దేవస్థానం అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు శాఖ ఇబ్బందికర పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామాలకు రోడ్లు మెరుగుపరిచేలా నిధులు మంజూరు చేయాలని కోరారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : విద్యార్థుల సమగ్రాభివృద్దే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఎంఈవోలు ఎన్ మధుసూదనరెడ్డి, సీవీ రమణారెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని గలిజేరుగుళ్ల, పిటికాయగుళ్ల, స్థానిక జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో 3వ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీ, డీ గ్రేడ్ విద్యార్థులను ఏ,బీ గ్రేడ్లు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. నూతన విషయాలను తెలుసుకోవడం ద్వారా క్లస్టర్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ పరిధిలోని పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సీ,డీ గ్రేడ్ విద్యార్థుల రెమెడియల్ శిక్షణ, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, టీచర్స్ హ్యాండ్ బుక్స్, అస్సెస్మెంట్ బుక్స్, డ్రాప్‌ఔట్ విద్యార్థుల కారణాలు తదితర అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్లు ఎన్ భాస్కరరావు, ఎస్ బీవీ ఆర్ కృష్ణారెడ్డి, ఎం. శ్రీదేవి సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఏపీ బ్యాంకు మేనేజర్ మహేష్ రెడ్డి

విశాలాంధ్ర -తాళ్లూరు: పర్యావర ణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని రక్షించాలని ఏపీ బ్యాంకు మేనేజర్ మహేష్ రెడ్డి కోరారు. మాధవ రంలో శనివారం మొక్కలు నాటి ఖాతాదారులకు పిలుపునిచ్చారు. అసిస్టెంట్ మేనేజర్ నాగ అంజిని సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాళ్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి టి.ప్రవీణ్ కుమార్ అన్నారు. దారం వారి పాలెంలో శనివారం స్వస్థ్ నారీ సస్త పరివార్‌లో బాగంగా ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని సర్పంచి మంచాల వెంకటేశ్వర రెడ్డి, మన్నేపల్లి సొసైటీ చైర్మన్ గొంది రమణా రెడ్డి (సమర)లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. వైద్యాధికారి టి ప్రవీణ్ ఆధ్వర్యంలో 175 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఆయుర్వేదిక్ వైద్యుడు పి మల్లికార్జున రావు, సీ హెచ్ఓ రమణ , హెల్త్ సూపర్ వైజర్ రవి కుమార్, పీహెచ్ఎన్ విజయమ్మ , 104 సిబ్బంది, ఎం ఎల్ హెచ్‌పి , ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

నాయుడుపాలెం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని తూర్పు నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో " స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్‌వి సుధారాణి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రపరచుకొని మొక్కలు నాటి హరిత ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చి దిద్దిన అప్పుడే ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రను సాధిస్తామని పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం తెలిపారు. (ఎస్ ఏ. ఎస్ ఏ) విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పి సురేష్, ఎస్కే నాసరవలి కే మాధురి నిర్మల దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలతోనే కాలుష్య నివారణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మొక్కలతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఇన్చార్జి ఎంపీడీవో షేక్ అబ్దుల్ రహీం అన్నారు. మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జే రాజా రాజేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనిగిరిలో ట్రాఫిక్ సమస్యలపై పోలీసుల దృష్టి

విశాలాంధ్ర - కనిగిరి : ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు కనిగిరి పోలీసు శాఖ చర్యలకు రంగం సిద్ధం చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆదేశాల మేరకు కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ శనివారం సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీరామ్ మాట్లాడుతూ రోడ్లపై ఆక్రమణలతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఇకపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి ఈ సమస్యను నియంత్రిస్తామని చెప్పారు.

ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ఎస్.బి.ఎన్.ఆర్.ఎమ్ పాఠశాలలోని శనివారం ముందస్తు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరైయారు. విద్యార్థులు దసరా వేడుకల ప్రాముఖ్యతను వివరిస్తూ నృత్యాలు నాటికలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపా ధ్యాయులు బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల కరస్పాండెంట్ బంధుగుల నారాయణమ్మ ప్రిన్సిపాల్ వై.రేవతి ముఖ్య అదితులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తుల కోసం గుండ్లకమ్మ నదిలో పోలీసులు

విశాలాంధ్ర - గిద్దలూరు : నల్లమల్లో వెలసిన రంగనాయక స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు గుండ్లకమ్మ నది నీటి ఉధృతిలో ఇరు క్కోవడంతో భక్తులను క్షేమంగా దైవదర్శనం చేసి భక్తులకు రంగనాయకుని ఆశీస్సులను కలగజేశా రు. శనివారం వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు నెమలిగుండ్ల రంగనాయక స్వామి ద ర్శించుకునేందుకు తరలివచ్చారు. భక్తులను స్వామివారికి దర్శనం కలిగించేందుకు రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు దేవస్థాన సిబ్బంది ఆధ్వ ర్యంలో నీటిలో దిగి భక్తులను స్వామివారి దగ్గరికి చేర్చారు. దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మల్లవరపు నాగయ్య మాట్లాడుతూ ప్రతి శనివారం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి రంగనాయక స్వామిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లిస్తారని తెలిపారు. గత కొద్ది రోజులుగా నల్లమల అడవులలో కురుస్తున్న భారీ వర్షాలకు గుండ్లకమ్మ భారీగా ప్రవహిస్తోంది. దీంతో లచ్చమ్మపేటలోనూ పేట దాటిన తర్వాత వచ్చే కాలువను దాటడం కష్టతరంగా మారిందన్నారు. మొక్కుబడుల కోసం ఉదయాన్నే భారీగా భక్తులు తరలివచ్చారని సొంత ప్రయత్నంగా ప్రవాహాన్ని దాటి కొందరు దర్శనం చేసుకుని వెళ్లాలని భక్తుల ఆకాంక్షను అనుగుణంగా రాచర్ల ఎస్సై కోటేశ్వ రరావు తన సిబ్బందితో ఫారెస్ట్ అధికారులు తమ సిబ్బంది కలిసి దర్శనం కలిగించామని క్షేమంగా లచ్చమ్మపేట బ్రిడ్జిని దాటించినట్లు తెలిపారు. ఏదైనా ప్రమాదం జరుగుతుందని ముందుచూపుతో దర్శనాలను మధ్యలోనే బంద్ చేసి భక్తులను క్షేమం గా పంపించామని తెలిపారు. పోలీసుల సహకా రం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

తూర్పు గంగవరంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

ప్రతి పల్లె స్వచ్ఛ పల్లే
సీఎం చంద్రబాబు ధ్యేయం:ఎంపీపీ తాటికొండ

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రతి పల్లె స్వచ్ఛ పల్లెగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయంగా పనిచేస్తున్నన్నారని ఆయన బాటలోనే దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో తాము పనిచేస్తున్నామని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. తూర్పుగంగవరం పీహెచ్‌సి పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ తాటికొండ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహితగా ఉంచి స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. అభివృద్ధి , సంక్షేమం, ఆరోగ్యాంధ్రే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎంకు తగిన చేయూత ఇవ్వాలని కోరారు. సొసైటీ చైర్మన్ వల్లభనేని సుబ్బయ్య, దర్శి నియోజక వర్గ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరామోహినుద్దీన్‌లు మాట్లాడుతూ స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరిస్తే పర్యావరణ సమతుల్యత ఉంటుందని , క్యాన్సర్ వంటి వ్యాధులు దరి చేరవని అన్నారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్, పిహెచ్ఎన్ రమణమ్మ , హెచ్ వీ సుశీల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంతోనే కుటుంబం బలోపేతం:గొట్టిపాటి

విశాలాంధ్ర-దొనకొండ: మహిళల ఆరో గ్యంతోనే కుటుంబం,సమాజం బలోపేతమవు తుందంటూ కూటమి దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడి శ్రీకారం చుట్టిన ఈ పథకం ద్వారా నిర్వహించే వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. అక్టోబర్ 2వ తేది వరకు గ్రామాల్లో నిర్వ హించే వైద్య శిబిరాల్లో చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ముందుగా మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారులు ప్రశాంత్‌కుమార్, చంద్రమౌళి, కూటమి మండల నాయకులు, వైద్య సిబ్బంది, కిశోర బాలికలు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దస్తావేజు లేఖరుల సంఘం రెండవ రోజు పెన్ డౌన్ కార్యక్రమం శనివారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి పిన్నిక శివ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి వలన దస్తావేజు తయారీ జటిలమవుతుందన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రాంతాల వారు ఆస్తులు కొనాలన్న, అమ్మాలన్న ఆధార్ ఓటిపి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్డ్ ప్రైమ్ 2.0 సాఫ్ట్ వేర్ లోని లోపాల వలన దస్తావేజు తయారీలో జాప్యం జరుగుతుందని తద్వారా ప్రజలు, దస్తావేజు లేఖరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఓటిపి విధానాన్ని పూర్తిగా రద్దుచేసి గాని లేదా ఇతర పద్ధతుల వల్ల గాని సవరించి ప్రజలకు దస్తావేజు లేఖరులకు ఇబ్బందులు లేకుండా చేయాలని సంబంధిత అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని పెన్ డౌన్ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మేజర్ డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని మల్లవరప్పాడు గ్రామంలో గ్రామపంచాయతీ నందు గల శివపురం ఆర్య బేషన్ నందు మేజర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టుటకు టెండర్లు పిలవడం జరుగు తుందని ఏపీఓ మాచర్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు 22వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అర్జీలు స్వీకరిస్తామన్నారు. అర్జీలను మండల పరిషత్ కార్యాలయంలోని టెండర్ బాక్స్ నందు వేయవలెనని ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం లోపు అనగా 12 గంటల్లోపు మండల పరిషత్ ఆవరణములో టెండర్లు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

నేషనల్ జాయింట్ సెక్రెటరీగా ఏలూరి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా (బిడిఎమ్ఏఐ)నేషనల్ జాయింట్ సెక్రెటరీ గా ఎస్ ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ అసోసియేషన్ 34 వ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్ లోని గ్రాండ్ కాకతీయ హోటల్ జరిగింది. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బిడిఎమ్ఏఐ ప్రతినిధులు హాజరు కావడం విశేషం. మన దేశానికి చెందిన బల్క్ డ్రగ్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు అంతర్జాతీయంగా ఎంతో పేరు ప్రఖ్యా తలు ఉన్న విషయం అందరికీ తెలిసిందే. డాక్టర్ ఏలూరి ఫార్మా రంగం ద్వారా అనేక సేవా కార్యక్ర మాలను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఉమ్మడి రాష్ట్రంతో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా బాధితులకు ఉచితంగా మెడిసిన్, మాస్క్ లు, శానిటైజర్ తదితర ఉచిత సేవలను అందించడం జరిగింది. ఆ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశంసించడం విశేషం. ఈయన సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరో వైపు సామాజిక ప్రజా ఉద్యమాలను నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బల్క్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డికి పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనిచో

రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాలి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందించని పక్షంలో రైతులే స్వచ్ఛందంగా క్రాప్ హాలిడే పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతు సంఘం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పెద్ద దోర్నాల మండల రెండవ మహాసభలు శనివారం శివసదనం ఆవరణలో ముసులపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జె. జయంతి బాబు,పమిడి వెంకటరావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో కార్పొరేట్ అనుకూల విధానాలను పాటిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా, కార్పొరేట్లకు కారు చౌకగా వ్యవసాయ ఉత్పత్తులని అప్పజెప్పే విధానాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఫలితంగా రైతులకు ఏ ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేక దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో 1,40,000 వేల మంది రైతులు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. ప్రభుత్వ రంగంలోని యూరియా ఉత్పత్తి పరిశ్రమలను మూసి వేయడం వల్ల దేశంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా వాడకం వల్ల క్యాన్సర్ రోగులు పెరుగుతున్నారని అబద్ధపు ప్రచారం పాల్పడుతున్నారన్నారు. అనంతరం రైతు సంఘం పెద్దదోర్నాల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా నుసుల్లపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శిగా దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, కమిటీ సభ్యులుగా వెన్న శ్రీనివాస్ రెడ్డి,వెన్న వెంకట రామిరెడ్డి,దండా సత్యనారాయణ రెడ్డి,డి బాబుల్నా, వెన్న వెంకి రెడ్డి,ఏలూరి నాగయ్య, వెన్న బ్రహ్మానంద రెడ్డి, బి. నాగిరెడ్డి, దుగ్గెంపూడి గోపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయిన మొదటి సొరంగం ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలని, వెలుగొండ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ప్యాకేజీ చెల్లించాలని, పెద్దోర్నాల మండలంలోని అన్ని చెరువులకు వెలుగొండ నీటి సరఫరాకు ప్రణాళికలు రూపొందించాలని, తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, గాలి వెంకటరామిరెడ్డి, మార్కాపురం మండల రైతు సంఘం కార్యదర్శి గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ, సిఐటియు మండల నాయకులు సేలం ఏసేబు, పాసు గంటి పిచ్చయ్యలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

విశాలాంధ్ర - కనిగిరి : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కనిగిరి నాయకులు అజయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6వేల 4వందల కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేసి పి4 విధానంలో 10 మెడికల్ కాలేజ్ లను కార్పొరేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని తక్షణమే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయలేదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ కనిగిరి నాయకులు అజయ్, రోహిత్, సుల్తాన్, తరుణ్, మోజేష్, రాజు పాల్గొన్నారు.

నేడు బీసీ సంఘ సమావేశం

విశాలాంధ్ర - గిద్దలూరు : నేడు బీసీ సంఘ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ నేత డాక్టర్ జె వి నారాయణ తెలిపారు. గిద్దలూరులోని స్ప్రింగ్ బోర్డు పాఠశాలలో ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల నియోజకవర్గ గిద్దలూరు పట్టణ బీసీ నాయకులంతా సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. బీసీల సంక్షేమం కోరే ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా సెలవులుప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు దసరా సెలవుల్లో కూడా క్లాసులు నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకుంటున్నారు. అలాంటి పాఠశాలలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమైక్య, అఖిల భారత యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ఇచ్చి విద్యార్థులను ఆహ్లాదకరంగా ఇంటి దగ్గర ఆడుకోమని చెప్తుంటే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు దానిని తుంగలో తొక్కి పాఠశాల నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి పాఠశాలల మీద కఠిన చర్యలు తీసుకొని, పాఠశాల గుర్తింపు లను రద్దు చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ పామూరు మండల నాయకులు సాయి కమల్, సూర్య, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'ఇరిగినేని' చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు చిరస్మరణీయుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. శనివారం ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి వేడుకలను మోపాడు, బొట్ల గూడూరు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇరిగినేని కుటుంబ సభ్యులతో కలిసి మోపాడులో ఇరిగినేని ఘాటును జనార్దన్‌రావు సందర్శించారు. అనంతరం మోపాడు, బొట్లగూడూరు, బస్టాండ్ సెంటర్లలో ఉన్న ఇరిగినేని విగ్రహాలకు పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం లో ఇరిగినేని తిరుపతి నాయుడు తనయుడు రవీంద్రబాబు, కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు శనివారం ఒక ప్రత్యేక ప్రకటనలో స్కూల్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 13,14 తేదీలలో విశాఖపట్నంలోనీ ఆరిలోవాలో జరిగిన సబ్ జూనియర్ పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా తరపున మంచి ప్రదర్శన ఇవ్వటం ద్వారా రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారన్నారు. వచ్చేనెల 26 నుండి 30 వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగే జాతీయ పోటీలలో వారు పాల్గొంటారని వెల్లడించారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయినిలు ఏ.కోటేశ్వరమ్మ, ఎల్.లావణ్యలను పాఠశాల సిబ్బంది అభినందించారు.

హౌరా-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీమ్, సిబ్బంది మరియు మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్ రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సెల్స్, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ప్రత్యేకంగా, ఈ తనిఖీలో రాక్సీ అనే బెల్జియం మాలినోయిస్ జాతి డాగ్ జాగిలం కీలక పాత్ర పోషించింది.19 తేదీ రాత్రి హౌరా నుంచి బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లో లోని తనిఖీలలో, రాక్సీ తన వాసన శక్తి ద్వారా గుర్తించి అబ్దుల్ హుదుద్ (25 సంవత్సరాలు, ముస్లిం, హౌరా, పశ్చిమ బెంగాల్) వద్ద 40 గ్రాముల చిన్న ప్యాకెట్లు 38 మొత్తంగా 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శ్రీకాంత్, శివ రామయ్య, మధుసూదన రావు, ఈగిల్ టీం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ ఆరోగ్య భద్రత

విశాలాంధ్ర-ముండ్లమూరు : దేశంలోని మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించారని మారెళ్ళ పి హెచ్ సి వైద్యాధికారి బి మధు శంకర్ అన్నారు. మండలంలోని ఈదర సచివాలయంలో ఆ గ్రామ సర్పంచి వంగల పద్మావతి శ్రీనివాస్ రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 172 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె శ్రీనివాసరావు, సిహెచ్ఓ డి వెంకట్రావు, ఈదర గ్రామ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం దీప్తి, ఏఎన్ఎం ఎస్ కే గౌసినియా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల మండలంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల నాయకులు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించా రు. ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు మండల కేంద్రమైన కొనకనమిట్ల పంచాయతీలో కార్యదర్శి మేడవరం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది నాయకులు స్వర్ణాంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ డి ఈశ్వరమ్మ ఈవోపీఆర్డీ శ్రీదేవి ,టిడిపి నాయకులు ఎం పార్టీ శ్రీకాంత్ రెడ్డి, ముక్కాల శ్రీనివాసులురెడ్డి , రెడ్డెం వెంకట కొండారెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

జలసాలకు అలవాటు పడి దొంగతనం

విశాలాంధ్ర - గిద్దలూరు : వ్యాపారాలు చేసుకుంటూ లాభం రాకపోవడంతో జలసాలకు అలవాటు పడి దొంగతనాన్ని అదే వృత్తిగా చేసుకుంటూ ఉన్న దొంగను గిద్దలూరు పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన జరిగింది. గిద్దలూరు సిఐ కే సురేష్ ఎస్సై పి ఇమ్మానియేల్ విలేకరుల సమావేశంలో వివరించారు. వారి వివరాల మేరకు తిరుపతి తిరుచానూర్ లోని యోగి మల్లవరం కు చెందిన ఇరగం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చిన్న చిన్న వ్యాపారాలు చేసి లాభం రాకపోవడంతో దొంగతనాన్ని వృత్తిగా ఉంచుకొని గత సంవత్సరం గిద్దలూరులో రెండు బంగారు షాపుల్లో ఉద్యోగిని గుమస్తాను పంపిస్తే ఇంటి దగ్గర నగదు పంపిస్తానని నమ్మి గుమస్తాను పంపించగా కత్తి చూపించి తన దగ్గర ఉన్న గొలుసులు కూడా లాక్కొని పరారయ్యాడు. నెల్లూరు జిల్లాలోని చేజర్ల మర్రిపాడు లోను సీతారాంపురం లోను కడప జిల్లా జమ్మలమడుగులోను ఇలా తెలంగాణ అనంతపూర్ దసరా ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నట్లు గుర్తించారు. దొంగతనం కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ సిఐ జగదీష్ సురేష్ లకు అప్పగించారు. శుక్రవారం ముండ్ల పాడు వెళ్లే బీడీ కాలేజ్ దగ్గర అరెస్ట్ చేసినట్టు సి ఐ సురేష్ తెలిపారు.

పర్చూరులో కాఫీ విత్ క్లాప్ మిత్రాలతో ఎమ్మెల్యే ఏలూరి, కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - పర్చూరు : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్చూరులో శనివారం "కాఫీ విత్ క్లాప్ మిత్ర" కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పంచాయతీ కార్మికులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి రక్షణ కోసం హెల్మెట్, శానిటైజర్లు, సబ్బులు అందజేశారు. అలాగే వారి రక్షణ కోసం సేఫ్టీ యూనిఫామ్స్ అందించి అవి క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా

కలెక్టర్ వినోద్ కుమార్ లు పంచాయతీ శానిటరీ కార్మికులతో కాఫీ తాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు సేవలు వెలకట్టలేనివన్నారు. సమాజానికి వెన్నెముకలని, వారి కృషి లేకుండా ప్రజల జీవనం సవ్యంగా సాగదని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం తరపున వీరి సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం అని, అందుకు ప్రత్యేక వైద్య శిబిరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుభ్రమైన వాతావరణం, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు అందించడంలో శానిటరీ కార్మికుల కృషి అపూర్వమని ప్రశంసించారు.

పశువులను పంట పొలాల్లోకి వదిలొద్దు

విశాలాంధ్ర - యద్దనపూడి : పశుపోషకులు తమ పశువులు ఆవులు , గేదెలను సాగు చేసి ఉన్న పంట పొలాలు లోకి వదిలి పెట్టకుండా దగ్గర ఉండి మేపు కోవాలని రైతుల కోరుతున్నారు. రైతులు ప్రస్తుతం ఖరీఫ్ సాగులో మొక్కజొన్న ,పత్తి, జూటు పంటలను సాగు చేశారు. విడిపించిన పశువులు వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదం చెందుతున్నారు. మండలంలో ని పోలూరు గ్రామానికి చెందిన రైతుల ఆవులు, పక్క గ్రామమైన చిలుకూరు వారి పాలెం లో గ్రామంలో మొక్కజొన్న పంటలో పడి పంటను మేయటం జరిగిందని రైతులు ఆవేదం చెందారు. ఆవుల యజమానులకు ఒకటి కి రెండు సార్లు కబురు చేసినప్పటికీ పట్టించుకోలేదని రైతులు తెలిపారు. గత ఏడాది పొగాకు సాగు వల్ల తీవ్ర నష్టాలలో కూరుకుపోయి, అల్లాడుతున్న రైతులు ఈ ఏడాది ప్రత్యామ్నాయ పంట మొక్కజొన్న , పత్తి, జూటు, పంటలను సాగు చేశారు. ఆవులు పంట చేలో పడి మేయడం వల్ల కొంత నష్టం జరిగిందని, సంబంధిత అధికారులు కలుగజేసుకుని రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు కూడా రైతులను ఇబ్బంది కలిగిస్తున్న సమస్యను పశుపోషకులకు తెలియజేసి, పరిష్కరించాలని కోరుతున్నారు.

తండ్రులకు వంటల పోటీలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మక్కెన వారిపాలెం అంగన్వాడీ సెం టర్లో చిన్నారుల తండ్రులకు పోషకాహార వంటల పో టీలు నిర్వహించారు. సూపర్ వైజర్ జి.ప్రమీలా ఆధ్వర్యంలో పిల్లల తండ్రులు పాకశాలలో రుచి కరమైన రకరకాల పదార్థాలు తయారు చేశారు. ఈసందర్భంగా ప్రమీలా మాట్లాడుతూ ఇంటి పనిలో పురుషులు కూడా భార్యకు సహకారాన్ని అందిం చాలనే సదుద్దేశంతో పోషకాహార వంటల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. తద్వారా మహిళలకు పని భారం, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారని చెప్పారు.

రెవెన్యూ కార్యాలయానికి వాటర్ కూలర్ బహుకరణ

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మండల రెవెన్యూ కార్యాలయానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 10 వేల విలువైన వాటర్ కూలర్‌ను వెలనాటి వెంకటరావు ఆర్థిక సహాయంతో తాహసిల్దార్ పి. బ్రహ్మయ్య క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అందజేశారు. కార్యక్రమంలో ఏజి నాగబైరు శ్రీనివాస రావు, కొల్లా సుబ్బారావు, కోటా శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖరరావు , మండల కార్యాలయం సిబ్బంది పాల్గొని, దాతకు ధన్యవాదాలు తెలిపారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో భాగంగా ఇంటి పరిసరాల్లో ఏర్పాటు చేసిన పెరటి తోటలు లాభదాయకం అని సంతమాగులూరు మండల వ్యవసాయ అధికారి షేక్.సైదా తెలిపారు. శనివారం సంతమాగులూరు యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహకారంతో ఇంటి యజమానులు ఏర్పాటు చేసిన పెరటి తోటలను ఏవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరటి తోటలలో పండించిన కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు ఆహారంగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన సంపూర్ణ ఆరోగ్యానికి పెరట్లో పండించిన పంటలకు పుష్కలంగా పోషకాలు ఉంటాయని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పెరట్లో తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసీఆర్పీ ముసిమి హైమావతి పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన సివిల్ జడ్జి వెన్నెల

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్. ఎస్. పి.డి. వెన్నెల శనివారం రేపల్లె ఉపకారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా కారాగారంలో ఖైదీల ఆహార పదార్థాలు, పరిసరాలు, ఖైదీల గదులు పరిశీలించారు. వీరితో పాటుగా జైలు సూపరింటెండ్ ఎం.వెంకటేశ్వర రావు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నిరోధకటీకాలు వేయించాలి

విశాలాంధ్ర - పర్చూరు : పశుపోషకులు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి వేణుగోపాల్ పశుపోషకులకు సూచించారు. జాతీయ పశు వ్యాధి నిరోధక పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు జరుగుచున్నవి. దానిలో భాగంగా డిఏహెచ్ఓ వేణుగోపాల్ పర్చూరు గ్రామంలో జరుగుతున్న గాలికుంటుంటే టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. పశుపోషకులు అందరూ తమ నాలుగు నెలల దూడల నుండి అన్ని పశువులకు గాలికుంటు టీకాలను వేయించుకోవాలని, ఉచితంగా టీకాల కార్యక్రమం జరుగుతున్నదని, పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకితే పాలు తగ్గటం జ్వరం మేత మేయక పోవడం చేస్తాయని, కావున పశుపోషకులు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలన్నారు. వీరి వెంట సహాయ సంచాలకులు మాధవి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సులభతరంగా బోధించాలి

విశాలాంధ్ర - అద్దంకి : విద్యార్థులు కష్టంగా భావించే అంశాలను సులభతరంగా బోధించాలని కాంప్లెక్స్ చైర్మన్ దేవేంద్రరావు అన్నారు. స్థానికు ఉన్నత పాఠశాలలో పాఠశాల సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయులు సి.డి గ్రేడ్ వచ్చిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి ప్రత్యేక బోధన చేయాలన్నారు. ఏ నెలలో సిలబస్ ఆ నెలలోనే తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలకు విద్యార్థులందరూ హాజరయ్యేలా చూడాలని, పాఠశాలకు వరుసగా 3 రోజులు హాజరుకాని విద్యార్థుల ఇళ్ళకు వెళ్ళి ఎందుకు రాలేదో తెలుసుకుని ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండలంలో జరిగిన రెండు కాంప్లెక్స్ లలో హాజరయ్యారు.

ప్రత్యేక రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని నక్కపక్కల పాడు గ్రామంలో శనివారం మండల రెవెన్యూ అధికారి ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా సర్పంచ్ దూళి పాల బుల్లి రామయ్య వహించాడు గ్రామం లో చుక్కల భూములు, వివిధ రెవెన్యూ సమస్యలపై మండల టిడిపి అధ్యక్షులు ధూళిపాల హనుమంతరావు ఎమ్మార్వో రవి నాయక్ దృష్టికి తీసుకుపోగా త్వరలో రెవెన్యూ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ దృష్టికి విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ భూ సమస్యలపై దృష్టికి తీసుకుపోయిన సంగతి వివరించారు.త్వరలో శాశ్వత పరిష్కారం జరిగిద్దని గ్రామ ప్రజలకు వివరించారు.

గానుగపాలెం అంగన్వాడి సెంటర్లో పోషణ్ మాసోత్సవాలు

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక గానుగపాలెం, గౌడపాలెం అంగన్వాడి కేంద్రాలలో శనివారం సూపర్వైజర్ రమాదేవి పోషణ మాసోత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు , బాలింతలు తల్లులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన శారీరక మానసిక ఆరోగ్యంగా ఉంటారన్నారు కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి పార్వతీ పాల్గొన్నారు.

బండ్ల శ్రీనివాసరావుకు ఎంఈఓల సత్కారం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఏల్చూరుకు చెందిన బండ్ల శ్రీనివాసరావు స్కూలు అసిస్టెంట్ విభాగంలో గణితం టీచర్ పోస్టుకు ఎంపిక య్యారు. ఈసందర్భంగా సంతమాగులూరు మండలం ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీనివాస రావుకు శాలువా కప్పి, జ్ఞాపికలతో చిరు సత్కారం చేశారు. ఉత్తమ బోధన లతో విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేయాలని వారు అభిలషించారు.

ఎస్ జెఎఫ్ విజేతలుగా నిలిచిన విద్యార్థులు

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు డివిజన్ స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడలలో పర్చూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని మండల విద్యాధికారి వెంకటరామయ్య తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ క్రీడాకారులు, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

"స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని కొత్తపేట పరిసరాలను పరిశుభ్రం చేయడం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా పరిషత్ ఇంజి నీరింగ్ కార్యాలయం ప్రాంగణంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని స్వచ్ఛతా, ఆరోగ్య పరిర క్షణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిమాసం మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్ర మంలో పరిసరాలను పరిశుభ్ర పరచి మొక్క లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమం ద్వారా కొత్తపేటలో స్వచ్ఛత, ఆరోగ్యం పై ప్రజల అవగాహన మరింత పెరుగుతుం దన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గౌతవరపు జనార్ధన్, అధికారులు, సాటనరీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కారంచేడు : స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా కారంచేడు మండలం స్వర్ణ జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపా ధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రా కార్యక్రమానికి తహ శీల్దార్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజర య్యారు. విద్యార్థులకు పరిశుభ్రత దాని ప్రాముఖ్యత గూర్చి, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి తహశీల్దార్ నాగరాజు విద్యార్థులకు అవగా హన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు విద్యార్థులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాం ధ్రా ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం పాఠ శాల ప్రాంగణంలో మొక్క లు నాటారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ షాలిని, హెచ్ఈఓనాగేశ్వరరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక శ్రీ ఏ. బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సెప్టెం బర్ నెల 3వ శనివారం మొక్కలు నాటే కార్య క్రమంను హరి తాంధ్ర అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి చంద్రకుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దే శించి మాట్లా డుతూ ప్రతీ ఒక్కరు తమ తమ ఇంటి వద్ద ఒక మొక్కను నాటవలసిందిగా కోరారు. తదుపరి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కో- ఆర్డినేటర్ డా. ఎమ్ దాసు మాట్లాడుతూ హరితగ్రామాల వలన ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని దానికి విద్యార్థులు తోడ్పడాలని పేర్కొన్నారు. తదుపరి ఎన్‌సిసి ఆఫీసర్ కె.బాలాగురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు తాము చదువుకుంటున్న కళాశాలలో కూడా సంవత్సరానికి ఒక మొక్క తప్పనిసరిగా నాటాలని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ కో - ఆర్డినేటర్ డా. ఎమ్ బుజ్జి బాబు పర్యా వరణ పరిరక్షణా బాధ్యత మీదేనని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే ప్రోగ్రాంను ప్రిన్సిపాల్ ప్రారంభించారు.

విశాలాంధ్ర - అద్దంకి : పరిసరాల పరిశుభ్రత తోటే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. శనివారం అద్దంకి మున్సిపాలిటీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మాన్ని నిర్వహించారు. పట్టణంలో పలువార్డులలో వీధులను శుభ్రపరచి పలు రకాల మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్రకు ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమం లో సచివాలయ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రేపల్లె : స్వచ్ఛ ఆంధ్రా స్వచ రేపల్లెలో భాగంగా శనివారం రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యా ర్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.రేపల్లె తాలూకా ఆఫీసు కంపౌండ్ ముందు మొక్కలు నాటారు. టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి , చైర్‌పర్సన్ కట్ట మంగ సుబ్బారావు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మండల తాసిల్దార్ శ్రీనివాసరావు పట్టణ పోలీస్ సిఐ మల్లికార్జున రావు శానిటేషన్ అధికారి ఏ రామ చంద్రరావు మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఆంధ్రా రత్నా స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటి, అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

విశాలాంధ్ర - జె.పంగులూరు : జె.పంగులూరు మండల పరిషత్ కార్యాలయము నందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (గ్రీన్ ఏపీ) కార్యక్ర మములో భాగముగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సిబ్బంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యా లయ ఆవరణములో మొక్కలు నాటారు. అదే విధంగా హైస్కూల్ విద్యార్థులచే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (గ్రీన్ ఏపీ) ప్రతిజ్ఞ చేయించి,శానిటేషన్ యాక్టివిటీస్ తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానముపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమ ములో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.స్వరూపరాణి, తహసీల్దార్ పి.సింగారావు, డిప్యూటీ ఎంపీడీఓ కె.సుమంత్, ఏపీఓ సంతోషం, మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరి, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, ఏంఈఓ గోగుల వీరాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి బి.రాంబాబు , సచివాలయ సిబ్బంది, విద్యార్థులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని అంబడి పూడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని బల్లికురవ ఎంపీడీవో కుసుమ కుమారి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ నూతన కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలతో అంబడి పూడి గ్రామంలో నిర్వహిస్తున్నామని రోడ్ల వెంబటి కాగి తాలు వేస్తు వేయకూడదని ఆమె చెప్పారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ సెక్రెటరీ జడ్పీహెచ్ఎస్ టీచర్ స్ విద్యార్థులు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రతి ఒక్కరు తమ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చందోలు ఎస్సై మర్రి శివకుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్" లో భాగంగా శనివారం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాలపై చందోలు పోలీస్ స్టేషన్ ఎస్సై, సిబ్బందితో కలిసి శ్రమదానం నిర్వహించారు.స్టేషన్ పరిధిలో మొక్కలు నాటి చెత్తాచెదారాలను శుభ్రం చేశారు.ఈ సంద ర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ, పని చేసే ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం సిబ్బంది ఆరోగ్యా నికి మేలు చేస్తుందని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చం దోలు ఎస్సై మర్రి శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గిద్దలూరు : ఇంటి పరిసరాల పైన పర్యావరణాన్ని పరీక్షించే విధంగా మొక్కల పెం పకం గార్డెనింగ్‌లకు ప్రోత్సాహాన్ని అందించ నున్న ట్లు గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణ బాబు తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ముండ్ల పాడు రోడ్‌లో డంపింగ్ యార్డ్ ద్వారా ఉపయోగ మైన కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. మంచి గాలి శుభ్రమైన పరిస్థితులు మెరుగుదల కోసం పట్ట ణంలో స్వతగా ప్లాస్టిక్ సంచులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటసుబ్బయ్య సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు దత్త బాలిశ్వరయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు చానా షానేషా వలి, వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్, బిల్లా రమేష్ యాదవ్, ఎర్రమల శ్రీని వాసులు, టీడీపీ కార్యకర్తలు ప్రముఖులు మున్సిపల్ సిబ్బంది, మెప్మా ,సచివాలయ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తుకు జాబ్ మేళా

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ది సాల్వేషన్ ఆర్మీ ఐటీఐ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బాపట్ల నందు జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన, అరబిందో, ముత్తూట్ ఫైనాన్స్, వరుణ్ మోటార్స్, క్రెడ్ యాక్సెస్, టాటా ఎలెక్ట్రానిక్స్, ఫ్లెక్స్ టెక్ సొల్యూషన్స్, రిలయన్స్ ట్రెండ్స్ మొదలైన సంస్థల ప్రతినిధులు హాజరు అయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి యం.మాధవి తెలిపారు. జాబ్ మేళా లో 247 మంది హాజరుకాగా వారిలో 77 మంది వివిధ కంపెనీలకు ఎంపిక అయ్యారని తెలిపారు.సాల్వేషన్ ఆర్మీ కరెస్పాండెంట్ మేజర్ మల్లె బాబు మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళా లను, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగంచేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి ,స్కిల్ డెవలప్మెంట్ జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, ఎన్.సి.యస్.యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంధి, కళాశాల ప్రిన్సిపాల్ కాగిత సందీప్, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికునికి తాండ్ర నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అగ్నివీర్ మేడిబోయిన వెంకట దుర్గ నరేంద్ర రెడ్డిపై జాతీయ జెండాను కప్పి,రీత్‌ను పార్థివ దేహంపై ఉంచి మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులుతో కలసి ఘన నివాళులు అర్పించారు.బాపట్ల మండలం వెదుళ్ళపల్లి బేతపూడి గ్రామానికి చెందిన అగ్నివీర్ మేడిబోయిన వెంకట దుర్గ నరేంద్రరెడ్డికి అసోసియేషన్ తరుపున ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా ఆదేశాల మేరకు సూపరింటెండెంట్ ఆనందరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తరపున అగ్నివీర్ పార్థీవదేహంపై గౌరవార్థం రీత్ తో నివాళులు అర్పించారు. రాజస్థాన్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు తెచ్చిన డాక్యుమెంట్స్‌ను పరిశీలించి పార్థీవ దేహం అప్పగింత తంతును పూర్తి చేయించటం పంచాయతీ సర్పంచ్ కార్యదర్శులతో అవసరం ఉన్న పత్రాలను కూడా దగ్గర ఉండి త్వరగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకటకృష్ణారావు, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు కే ఆంజనేయులు, డి.వెంకటేశ్వర్లు, మర్రి వీరస్వామి, సింగ య్య, గోవర్ధన్ రెడ్డి, డి ప్రసాద్, రాయపూడి శ్రీనివాసరావు, ప్రసాద్, మాజీ సైనికులు23ఎన్‌సిసి ఆంధ్ర బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు.

మొండిబకాయలను రికవరీ చేయండి

విశాలాంధ్ర- వెలిగండ్ల: శ్రీనిధి ,ఉన్నతి పథకాల ద్వారా లోన్లు పొందిన లబ్ధిదారుల నుండి మొండిబకాయలను ఈ నెలాఖరులోపు రికవరీ చేయాలని పిడి నారాయణ చూసించారు. శనివారం మండలంలో శ్రీనిధి, ఉన్నతి ఎస్సీ ఎస్టీలు పథకాలు పొందిన లబ్ధిదారులను ఆయన కలిసి 74 లక్షలు మొండి బకాయిలు ఉన్నాయని ఈనెల అఖరిలోపు రికవరీ చేయాలని సీసీలు సరిగా పనిచేయాలని సూచించారు అదేవిధంగా అక్టోబర్ మొదటి వారంలో కొత్త రుణాలు మంజూరు చేయవలసి ఉంటుందని అందుకు సంబంధించిన కొత్త రుణాలను పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా మహిళా గ్రూపులో ఉన్న, వ్యాపారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ క్ర మంలో వెలిగండ్ల మండలంలో ఉన్న చాందిని బట్టల షాపును ఆయన తనిఖీ చేసి వారికి సబ్సిడీ ద్వారా వచ్చేటువంటి పథకాన్ని అందజేయాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో ఏపిఎం జీవరత్నం సీసీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నందిరాజుతోటలో స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజు తోటలో శనివారం స్మార్ట్ రైస్ కార్డ్ లను రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారా యణ, సాంబిరెడ్డి పంపిణీ చేశారు.పేదలకు నిత్యావసర వస్తువుల ను అందిం చడంలో అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఉండేందుకు ప్రభు త్వం స్మార్ట్ రైస్ కార్డ్ లను పంపిణీ చేస్తుందని జయప్రకాష్ నారాయణ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, కందుల బాలకోటేశ్వరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాణి సుమన్విత, అగ్రికల్చర్ అసిస్టెంట్ మహాలక్ష్మీ పాల్గొన్నారు.

డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర- వెలిగండ్ల: మండలంలోని వెదల చెరువు గ్రామం నందు ఎస్సీ మాదిగ స్మశాన వాటిక నాలుగు ఎకరాలలో ఉన్నందున ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి తన సొంత నిధులతో స్మశాన వాటికను జెసిబిల ద్వారా జిల్లా చెట్లను తొలగించారని ఆ గ్రామానికి చెందిన తగరం యేసయ్య కాటిపోగు బర్న బాసు చాగల మారి రవి ఏప్రియం కాటి పోగురాజు చాగలమర్రిలు గోన సామ్యూల్ గ్రామస్తులు దగ్గరుండి పరిశుభ్రం చేయించడం జరిగిందని ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన శ్యామల కాశిరెడ్డి కులమత తారతమ్య బేధాలు లేకుండా ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాల స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర భాగంగా శనివారం మొక్కలు నాటడం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని వచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివ కోటేశ్వరరావు, అర్జున్ సింగ్ మరియు పద్మనాభరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొల్లాకు 'కోటపాటి' శుభాకాంక్షలు

విశాలాంధ్ర - పామూరు : తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావు, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు ఇరి కోటిరెడ్డిలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు శనివారం మహాలక్ష్మి మిల్క్ డైరీలో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇరిగినేని రవీంద్ర బాబు, గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు, కావేరి రసూల్ , గుర్రాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలను సద్వినియోగించుకోండి

విశాలాంధ్ర- పొన్నలూరు : మండలంలోని స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పిడి టి నారాయణ శనివారం వెలుగు కార్యాలయంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఎదుగుదలకు నిధి రుణాలు ఉపయోగపడతాయని, గతంలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని తెలిపారు. అరవత కలిగిన మహిళలు స్త్రీ నిధి ఉన్నత పథకం కింద తక్కువ వడ్డీతో రుణాల పొందవచ్చని తెలిపారు. అనంతరం వివోఏఎస్, సిబ్బందిలతో అజీవిక రిజిస్ట్రేషన్ ఉన్నతి రుణాలు స్టార్టప్ రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసులు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సన్నిధానంలోఎంపీపీ గంగసాని దంపతులు

విశాలాంధ్ర- పామూరు : శ్రీకాళహస్తి దేవస్థానమును పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి దంపతులు శనివారం దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో వాయు లింగ రూపంలో కొలువైన పరమ శివునికి లక్ష్మీ హుస్సేన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఏలిక అచ్చయ్య, మితికల బాలకృష్ణ, మన్నెం మాధవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామరస్య పరిష్కారమే మేలు

విశాలాంధ్ర - గిద్దలూరు : సమస్య పరిష్కారానికి శాంతియుత వాతావరణంలో పరిష్కరించడమే మేలని జిల్లా న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. శనివారం జిల్లా జైలును ఆకస్మిక తనిఖీ చేసి అనంతరం న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జీవితాంతం వ్యక్తిగతంగా కుటుంబంలో మానసిక శోభన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అటువంటి సమయంలో శాంతియుత వాతావరణంలో సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. న్యాయం పట్ల న్యాయ శాస్త్రం పట్ల కొంత అవగాహన ఉంటే నేరాలు తగ్గుతాయని ఆమె అన్నారు. సందర్భంగా జైల్లో ఆకస్మికతను చేసి ఖైదీలను వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ యస్.కె. ఇబ్రహీం షరీఫ్, గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్, అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె భరత్ చంద్ర, జైల్ సూపరెండేంట్ యు లింగారెడ్డి, లీగల్ ఎయిడ్ న్యాయవాది ఎన్. అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై పోలీసుల దృష్టి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని యర్రగొండపాలెం సీఐ ప్రభాకరరావు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై ఆక్రమణల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. రహదారులపై అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా రాజోలు పాడు

విశాలాంధ్ర - పొన్నలూరు : మండలంలోని రాజోలు పాడు గ్రామంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత శనివారం సందర్శించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యువజన క్రింద ఎంపిక కాబడిన రాజోలపాడు గ్రామం ఎస్సీ కాలనీలో సందర్శించి మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా ,మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు ఉండాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టారని తెలిపారు. టెన్ డొమెన్స్ కి సంబంధించి కాంపోడెన్స్‌లో తాగునీరు, పారిశుద్ధ్యం ,విద్య ,ఆరోగ్యం సంపూర్ణ పోషణ ,హౌసింగ్ ఎలక్ట్రిసిటీ, అంతర్గత రోడ్లు సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్ ఫైనాన్స్ ఇంక్లూషన్, డిజిటలైజేషన్ ,లైవ్లీహుడ్ సిల్క్ డెవలప్మెంట్ సంబంధించి పలు విషయాలు గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ మార్తాటి వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామప్రజల పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : మండలంలోని పోతవరం, చదలవాడ గ్రామలలో ఈపంట నమోదుపై జిల్లా ఉద్యాన అధికారి వై. గోపీచంద్ మిరప తోటలను పరిశీలించి విచారించారు. రైతులు తమ పంటను కచ్చితంగా నమోదు చేయించుకోవాలని అలాగే ఇన్సూరెన్స్ ఉన్న పంటలకు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని తెలియజేశారు. పోతవరం గ్రామానికి సంబంధించిన నారు నర్సరీని పరిశీలించారు. నర్సరీ యజమానులు నాణ్యమైన మిరప నారును రైతులు అందించాలని తెలియజేశారు. నర్సరీ కి సంబంధించిన రికార్డులు బిల్లులు కచ్చితంగా మైంటైన్ చేయాలని తెలిపారు. రైతులకి తప్పని సరిగా బిల్లులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి డి సంధ్య, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు నిఖిల్ ప్రగతి, రైతులు పాల్గొన్నారు.

శంషుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - పర్చూరు : ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్ మాతృమూర్తి రెహనాబి ఇటీవల మృతి చెందారు. ఈ విషాద సందర్భంగా శనివారం పర్చూరులోని వారి నివాసానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెహనాబి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, శంషుద్దీన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బండ్లమూడి,పల్లమల్లి పాఠశాల క్లస్టర్‌ను సందర్శించిన డీఈఓ

విశాలాంధ్ర - చీమకుర్తి: జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ శనివారం చీమకుర్తి మండలం బండ్లమూడి, పల్లామల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్లస్టర్లను సందర్శించారు. ఉపాధ్యాయులతో ఆయన కలిసి వీధి అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయులకు లెర్నింగ్ అవుట్ కమ్స్ గురించి విపులంగా వివరిం చారు. క్లస్టర్లు ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయులను ఈ క్లస్టర్ మీటింగ్ వలన ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు ఎంఈఓ నరసింహారావు, హై స్కూల్ హెడ్మాస్టర్స్ శర్మ, రంగ సాయి, అబ్జర్వర్ యు. రామ కృష్ణారెడ్డి, సి.ఆర్పీ.లు జాలరావు, సుబ్బయ్య పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర - పామూరు రూరల్ : ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ కిషోర్ బాబు అన్నారు. శనివారం వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిషోర్ బాబు మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలన్నారు.

లోక కళ్యాణ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యేదామచర్ల

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లోక కళ్యాణ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లోక కల్యాణ మేళాను మెప్మా ఆధ్వర్యంలో, ఒంగోలు మున్సిపల్ కార్పొరే షన్‌లో శనివారం మునిసిపల్ కమీషనర్ కార్యాలయములో నిర్వహిం చారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ తగ సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని తెలియజేశారు. వ్యాపారస్తులు అందరూ లోకకళ్యాణం మేళా వంటి వినూత్న పథకాన్ని ఉపయోగించుకొని వారి వ్యాపారాలను మరింత అభి వృద్ధి చేసు కోవాలని మొదటి విడతగా రూ. 15వేలు లను రెండో విడతకు 25 వేల రూపాయలను మూడో విడతగా 50 వేల రూపాయల లోన్లు తీసుకుని వారి వ్యాపార అభివృద్ధి సాధించాలని హెల్త్ క్యాంప్స్ అందరూ ఉపయో గించుకోవాలని శాసన సభ్యులు తెలియదు జేశారు. ఈ కార్యక్రమములో మేయర్ గంగాడి సుజాత, డిప్యూటీ మేయర్లు, పి. శ్రీహరి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్, ఒంగోలు, వార్డ్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది, ఒంగోలు సీఎంఎం డి సంతోష్ కుమార్, మెప్మా టీ ఇ శ్రీమతి కె. రాణి, ఒంగోలు సి ఓ లు, సిఎల్ఆర్ పి లు, టి ఎల్ ఎఫ్ ఆర్ పి లు,మెప్మా వీధి వ్యాపారస్థుల ప్రెసిడెంట్ మెప్మా ఆర్ పి లు, మెప్మా సిబ్బంది, హెల్త్ క్యాంపు సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ వీధి వ్యాపారస్థులు తదితరులు హాజరయ్యారు.

విజయం సాధించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : బాపట్ల జిల్లా సెపక్ తక్రా బాలికల జట్టు సెప్టెంబర్ నెల 21, 22 తేదీలలో అనంతపురం జిల్లాలోని ఉరవ కొండ జడ్పిహెచ్ స్కూల్ సెంటర్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి 28వ సబ్ జూనియర్ బాల బాలికల పోటీలలో పాల్గొననున్నారు. ఈ పోటీ లలో పాల్గొనే బాపట్ల జిల్లా బాలికల జట్టు సభ్యులు బాపట్ల జిల్లా సెపక్ తక్రా అధ్యక్షులు, ప్రేమ హాస్పిటల్ ఎండి డా ఐ బాబురావును ఆసుపత్రిలో కలిశారు. ఈ సందర్భంగా బాలికలను అభినందించి, క్రీడలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధి కోసం బాపట్ల జిల్లాకి తనవంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన ఏపి టిడబ్ల్యూఆర్ ఎస్ బాలికల పాఠశాల క్రీడాకారులు, ప్రిన్సిపాల్ జి మాధవీలత, వ్యాయామ ఉపాధ్యాయులు బొనిగల యశోద కృష్ణ, బాపట్ల జిల్లా బాలికల కోచ్ కోడి రెక్క ధనలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఇటీవల రాష్ట్రంలో జరిగిన బదిలీల్లో బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వర్‌ని చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, బాపట్ల నియోజక వర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత పంపిణీకి మొక్కలు సిద్ధం

- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని పరిసర గ్రామాల రైతులకు అటవీ శాఖ తరపున మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అవసరమైన రైతులు తీసుకుని వెళ్లవలసిందిగా కూ క ట్ల పల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. మండలంలోని బబ్బే పల్లి, రాజు గారి పాలెం గ్రామాల కొండ సమీపంలో నిర్వహిస్తున్న నర్సరీ కేంద్ర వద్ద ఆయన శనివారం స్థానిక రైతులతో మాట్లాడారు. పర్యావరణ సమతౌల్యం కోసం ప్రజల చేత వృక్షాలను పెంచడం కోసం నర్సరీని ప్రారంభించామని ప్రస్తుతం రైతుల కోసం 40 వేల మొక్కలు పంపిణీ కి సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. పది మొక్కల లోపు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు చూపించి నేరుగా మొక్కలు తీసుకువెళ్లవచ్చని 10 నుండి 5వేల మొక్కలు వరకు అవసరమైన రైతులు ఎంపీడీవో ద్వారా జిల్లా అటవీ శాఖ,బాపట్ల వారి పేరుతో లెటర్ తీసుకొని వచ్చి మొక్కలు తీసుకు వెళ్ళవచ్చని ఆయన అన్నారు. రైతులతో పాటు మహిళలు ఇతర ప్రజలు మొక్కలు పెంచి వనాలను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం స్థానికులకు మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు.

ఏజీపీ రామకోటయ్యకు మాజీ సర్పంచ్ అభినందనలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : అద్దంకి కోర్టు సముదాయం ఏజీపీగా నియమితులైన సీనియర్ అడ్వొకేట్ బత్తుల రామకోటయ్యకు సంతమాగులూరు మండలంలోని పలువురు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కొప్పరం గ్రామ మాజీ సర్పంచ్ సైదు సుభాని ఆధ్వర్యంలో రామకోటయ్యకు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చం, జ్ఞాపికలతో సన్మానించారు. అలాగే భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరు గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్కే.బాబు, లాజర్, ఏసురత్నం పాల్గొన్నారు.

ఓటీపీ వ్యవస్థను రద్దు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన : రిజిస్ట్రేషన్ల విషయంలో ఓటీపీ వ్యవస్థను రద్దు చేయాలని బాపట్ల దస్తావేజుల లేఖరుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. బాపట్లలో తలపెట్టిన పెన్ డౌన్ కార్యక్రమం శనివారం రెండో రోజుకు కొనసాగింది. నూతన విధానాన్ని రద్దు చేసి ప్రజలకు అనుకూల రీతిలో రిజిస్ట్రేషన్ చేసుకునేలా సేవలు సులభతరం చేయాలని కోరారు. ఈ విధానం వలన వృద్ధులు, వయోజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ప్రణాళికతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - పర్చూరు : జిల్లా స్థాయి ,మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి పర్చూరు నియోజకవర్గాని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం పర్చూరు మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజక వర్గాని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద్ర,స్వర్ణంధ్ర కార్యక్ర మాన్ని ఒక ఉద్యమం సూర్తితో అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి పర్యటన మన పర్చూరు నియో జక వర్గానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రావడం శుభపరిణామ సంతోషకరంగా ఉందన్నారు. ప్రభుత్వ విధానాలు మౌనిక సదు పాయాలు కల్పన ఇవన్నీ కూడా దానికి తోడై తేనే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, 2024 లో మన ప్రభుత్వం ఏర్పడక దాదాపు మొదటి సంవత్సరంలో 45 కోట్ల రూపాయలతో మన నియోజకవర్గంలో పంచాయతీల పరిధిలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే గ్రామం మొత్తం కూడా ఒకేసారి డ్రైనేజి నిర్మాణం జరిగినప్పుడు మాత్రం మాత్రమే వందశాతం పూర్తి అయినట్లుని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్ ఆంధ్రప్రదేశ్ పర్చూరు నియోజక వర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం గురించి చాలా విస్తృతంగా అన్ని శాఖ అధికారులు కూడా తెలియజేశారన్నారు. ఈ శనివారం స్వచ్ఛంద, స్వర్ణాంధ్రలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు పరిశుభ్రత పై నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండ్ల వద్ద,ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు,కళాశాలలు, వీదులో, రోడ్లు కు ఇరువైపులా మొక్కలు నాటాలని మొక్కకు మొక్కకు మధ్యలో ఎంత గ్యాప్ ఉండేలా చూడాల న్నారు. ప్రభుత్వ భూమి తక్కువగా ఉంటే జిల్లాలో ఎవరైనా డొనేట్ చేయడానికి ముందుకు వస్తే పరిశీలించాలని, ఎక్కడ మనకు వీలే లేదు అప్పుడు భూసేకరణానికి ఎంత డబ్బు ఖర్చవు తుందని నివేదికను 15 రోజుల లో పంపించాలని ఆర్డీఓను ఆదేశించారు. జిల్లాలో వర్షాలు పడుతున్నాయని దీంతో దోమలు అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా జ్వరాలు రావడం జరుగుతుందని దోమ కాటు వల్ల వైరల్ ఫీవర్స్ వస్తాయిని దీని గురించి విస్తృతంగా ప్రజలు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు,ఆర్డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాఠశాలల కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల సొంత ఆదాయ వనరులు పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పంచాయతీల సొంత ఆదాయ వనరులు పెంపుదలలో భాగంగా బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకి రెండవ రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల పాత్ర గురించి సిబ్బంది చేత రాజు, రాణి పాత్రల వేష ధారణతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.రామకృష్ణ, ఏఓ చక్రధర్, రిసోర్స్ పర్సన్స్ జున్ను మరియమ్మ, పల్నాటి శ్రీరాములు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వాల లక్ష్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అన్నారు.శనివారం నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. మహిళల ఆరోగ్యం బలపడితేనే కుటుంబాలు సశక్తం అవుతాయని చెప్పారు. వైద్యులు డాక్టర్ కె.స్వప్న, డాక్టర్ డి.అనూష మాట్లాడుతూ స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వైద్యశాలలోని నూతన ఎక్స్‌రే విభాగాన్ని అలాగే రక్తదాన శిబిరాన్ని అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, వైద్యశాల డైరెక్టర్ డి.వెంకటభట్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు నరేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు పచ్చవట్ల గంగరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మరక మునలయ్య, టీడీపీ టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇరిగినేని తిరుపతి నాయుడు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య ఆధ్వర్యంలో శనివారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సీపీఐ నేతలతో పాటు, అన్ని రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాల నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన తిరుపతి నాయుడు పేదల బాధలు చక్కగా తెలిసిన నాయకుడు అని కొనియాడారు. అనంతరం కనిగిరి మున్సిపల్ చైర్మన్ గఫూర్ మాట్లాడుతూ తిరుపతి నాయుడు ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు ప్రజల నాయకుడు అని ప్రశంసించారు. ఈ సందర్భంగా తిరుపతి నాయుడు శిష్యులు, అనుచరులు, అభిమాని వర్గాలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. రాబోయే 88వ జయంతికి కనిగిరిలో తిరుపతి నాయుడు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన స్థలాన్ని మున్సిపల్ శాఖ వారు కేటాయించాలని నరసయ్య కోరారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బధిరుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగినేని రవి, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు, గుర్రం వెంకటేశ్వర్లు, భువనగిరి వెంకటయ్య, లాయర్ సుబ్రహ్మణ్యం, కైపు వెంకట కృష్ణా రెడ్డి, పాలపర్తి విజేష్ రాజ్, పగడాల రంగ స్వామి, రఫీ అహ్మద్, గోరంట్ల కోటేశ్వరరావు, కొండ్రగుంట సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, దంతులూరి ప్రకాశం ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.